# ఎమ్మెల్సీ దామోదర్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలి



విలేకరులతో మాట్లాడుతున్న మాజీ మంత్రి నాగం

- **మాజీ మంత్రి నాగం జనార్దన్‌రెడ్డి**

నాగర్‌కర్నూల్‌టౌన్, నవంబర్ 22 : ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేయకుండా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అయిన తన కుమారుడికి ఓటు వేయమని అడగడం దిగజారుడు తన మేనని మాజీ మంత్రి నాగం జనార్దన్‌రెడ్డి విమర్శించారు. బుధవారం నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని ఆయన స్వగృహంలో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేయకుండా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి ఓటు వేయాలని దామోదర్‌రెడ్డి చెప్పడం ఇది ప్రజాప్రతినిధుల చట్టాన్ని ఉల్లంఘించడమేనని అన్నారు. ఇది అనర్హతకు దారి తీస్తుందని వెల్లడించారు. వెంటనే శాసనమండలి చైర్మన్ దీనిపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నట్లు తెలిపారు. నాగర్‌కర్నూల్ నియోజకవర్గ విజయభేరి సభలో రేవంత్‌రెడ్డి విషయం తెలియకుండా మాట్లాడారని విమర్శించారు. దామోదర్‌రెడ్డి తనకు మద్దతు ఇస్తేనే 30 ఏళ్ల గెలిచానని రేవంత్‌రెడ్డి చెప్పడం విడ్డూరమని నాగం తెలిపారు. దామోదర్‌రెడ్డి, తాను ఒకరిపై మరొకరు బరిలో నిలిచామన్న చరిత్రను మర్చిపోవద్దని స్పష్టం చేశారు. నాగంని ఎదిరించిన రాజకీయ భవిష్యత్తు ఉండబోదు అని గతంలో చెప్పిన మాటలను రేవంత్ గుర్తు చేసుకోవాలన్నారు. నాగర్‌కర్నూల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాజేష్‌రెడ్డికి ప్రజాస్వామ్య వ్యవస్థపై కనీస అవగాహన లేదని చెప్పారు. రైతులకు మేలు జరగాలంటే అది కేవలం బీఆర్‌ఎస్ ప్రభుత్వంతోనే సాధ్యమని తెలిపారు. సమావేశంలో అర్థంరవి ఉన్నారు.

### మైనార్టీలకు పెద్దపీట

తిమ్మాజిపేట, నవంబర్ 22 : రాష్ట్రంలో గత పదేండ్ల కాలంలో సీఎం కేసీఆర్ మైనార్టీలకోసం అనేక కార్యక్రమాలు చేపట్టారని ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన మైనార్టీలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మైనార్టీల అభివృద్ధి, ఆర్థిక పురోగతికోసం సీ.ఎం పథకాలు తీసుకువచ్చారన్నారు. ముఖ్యంగా మైనార్టీ గురుకులాలు పెట్టి నిరుపేదలకోసం ఉచితంగా విద్యనందించారన్నారు. వారి సంక్షేమంకోసం వేలకోట్ల నిధులు కేటాయించారన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని పథకాలతో అభివృద్ధి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రవీంద్రనాథ్ రెడ్డి, పార్టీ అధ్యక్షుడు జోగు ప్రదీప్, పాల్గొన్నారు.

### కందనూలులో..

నాగర్‌కర్నూల్‌టౌన్, నవంబర్ 22 : రానున్న ఎన్నికల్లో బీఆర్‌ఎస్ పార్టీ హ్యాట్రిక్ కొట్టడం ఖాయమని బీఆర్‌ఎస్ నాయకులు అంటున్నారు. బుధవారం నాగర్‌కర్నూల్‌టౌన్‌లోని పలు వార్డుల్లో ఎమ్మెల్యే అభ్యర్థి మర్రి జనార్దన్ రెడ్డి మద్దతుగా ఇంటింటికి తిరుగుతూ ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాగర్‌కర్నూల్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చెందాలంటే బీఆర్‌ఎస్ అధికారంలోకి రావాలని వారు పేర్కొన్నారు. ప్రజలకు చేయూతనిచ్చిన బీఆర్‌ఎస్ రాష్ట్ర ప్రభుత్వానికి అండగా ఉంటామన్నారు. ఎమ్మెల్యే మర్రి నాగర్‌కర్నూల్ పట్టణంలో చేసిన అభివృద్ధే మళ్లీ మర్రి జనార్దన్‌రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపిస్తుందన్నారు.

### బిజినేపల్లిలో..

బిజినపల్లి, నవంబర్ 22 : మండలంలోని ఆయా గ్రామాలు, తండాలలో బుధవారం రోజు కూడా ఎన్నికల ప్రచారం కొనసాగింది. ఈ సందర్భంగా మండలంలోని పాలెం లో సర్పంచ్ లావణ్య నాగరాజు, బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు ఇంటింటికీ తిరుగుతూ కారు గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను కోరారు. మూడోసారి కారు గుర్తుపై ఓటు వేసి మర్రి జనార్దన్ రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ప్రజా బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.




# ఎన్నికల ఏర్పాట్లు పకడ్బందీగా చేస్తున్నాం

- **జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఉదయ్‌కుమార్**

నాగర్‌కర్నూల్, నవంబర్ 22: నవంబర్ 30న జరిగే ఎన్నికలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి ఉదయ్‌కుమార్ అన్నారు. బుధవారం కేంద్ర ఎన్నికల డిప్యూటీ కమిషనర్ నితీష్ వ్యాస్ తెలంగాణలోని జిల్లా ఎనికల అధికారులతో ఎన్నికల సన్నద్ధతపై సమీక్ష నిర్వహించారు. ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించేందుకు ఇప్పటి వరకు చేపట్టిన చర్యలపై వివరాలు సేకరించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న నాగర్‌కర్నూల్ జిల్లా ఎన్నికల అధికారి ఉదయ్‌కుమార్ వివరిస్తూ ఇప్పటి వరకు జిల్లాలో 5 లక్షల ఎపిక్ కార్డులు పోస్ట్ ద్వారా పంపడం జరిగిందని మరో రెండు లక్షల ఎపిక్ కార్డులు పంపిణీ సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. 16,182 కొత్త ఎపిక్ కార్డులు ప్రింటింగ్‌కు ఇవ్వడం జరిగిందని ప్రింటింగ్ నుండి వచ్చిన వెంటనే వాటిని సైతం ఓటర్లకు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో హోమ్ ఓటింగ్ ప్రారంభమయ్యిందని తెలిపారు. అదనపు కలెక్టర్ కుమార్‌దీపక్, అదనపు కలెక్టర్ కే. సీతారామారావు, రిటర్నింగ్ పాల్గొన్నారు.

### సీ-విజిల్ ఫిర్యాదులను పరిష్కరించాలి

సీ-విజిల్‌కు వచ్చిన ప్రతి ఫిర్యాదును వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ ఉదయ్‌కుమార్ ఆదేశించారు. బుధవారం సాయంత్రం సి-విజిల్ ఫిర్యాదుల కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.సి-విజన్ ద్వారా వచ్చిన 168 ఫిర్యాదుల అంశాలను ఆయన సమీక్షించారు.అందులో 70 సి విజిల్ ఫిర్యాదులను పరిష్కరించగా 85 ఫిర్యాదులు సంబంధం లేని విధంగా వచ్చిన కారణంగా డ్రాప్ చేయడం జరిగిందని, ఇప్పుడే వచ్చిన 13 ఫిర్యాదులను సంబంధిత అధికారులకు పంపించడం జరిగిందని ఈడియం నరేష్ వివరించారు. యువత, మహిళ, ఓటింగ్ పెంచడమే లక్ష్యమన్నారు.

### 36 పోలింగ్ కేంద్రాలు

జిల్లాలోని మూడు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో 15 మహిళ, 3 దివ్యాంగులు, 15 మోడల్ , 3 కేంద్రాలు యువత కోసం ప్రత్యేక పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఉదయ్ కుమార్ తెలిపారు. ప్రతి నియోజకవర్గంలో మహిళలకు 5, దివ్యాంగులకు ఒక్కోటి చొప్పున, మోడల్ పోలింగ్ కేంద్రాలు నాగర్‌కర్నూల్‌లో 5, అచ్చంపేటలో 5, కొల్లాపూర్‌లో 5 కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు ఎన్నికల అధికారి కలెక్టర్ తెలిపారు.

### హోం ఓటింగ్, పోస్టల్ బ్యాలెట్..

నాగర్‌కర్నూల్, నవంబర్ 22: జిల్లాలో మూడు నియోజకవర్గాల పరిధిలో మంగళవారం నుండే హోమ్ ఓటింగ్, పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ ప్రక్రియ ప్రారంభం అయ్యిందని, పోలింగ్ ప్రక్రియను రాజకీయ పార్టీల ప్రతినిధులు పరిశీలించుకోవాలని జిల్లా కలెక్టర్ ఉదయ్‌కుమార్ అన్నారు. బుధవారం నాగర్‌కర్నూల్ కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో హోం ఓటింగ్, పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ నిర్వహణపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో జరిగే హోం ఓటింగ్, పోస్టల్ ఓటింగ్‌కు సంబంధించిన పూర్తి ప్రక్రియను, ఓటింగ్ అంశాలను రాజకీయ పార్టీలకు ముందస్తుగానే తెలియజేయడం జరిగిందని తెలిపారు.

# ఘనంగా వెంకన్న కల్యాణం

బిజినేపల్లి, నవంబర్ 22: మండలంలోని పాలెం గ్రామంలో గల శ్రీ అలివేలు మంగ సమేత వెంకటేశ్వర స్వామి దేవాలయంలో బుధవారం వెంకన్నస్వామి కల్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. లోక కల్యాణార్థం ఐశ్వర్య అభివృద్ధికి వెంకటేశ్వర స్వామి వారి కల్యాణాన్ని ప్రతి కుటుంబం జరిపించాలని దేవాలయ ప్రధాన అర్చకులు కొరవి రామానుజ చార్యులు అన్నారు. అలివేలు మంగ సమేత వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శాస్త్రోక్తంగా అలివేలుమంగ సమేత వెంకటేశ్వర స్వామి కల్యాణాన్ని బ్రాహ్మణులచే శాస్త్రోక్తంగా నిర్వహించారు.



కల్యాణం నిర్వహిస్తున్న దృశ్యం

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**CHANGE OF NAME**

DAYAPALLY RAVIKUMAR REDDY @ SHARE RAVIKUMAR REDDY S/O DAYAPALLY VENKAT REDDY @ SHARE VENKAT REDDY, age 52 Yr., Occ: Private Employee, R/o H.No.3-27, Dayapally, Suraram Village, Koilkonda Mandal, Mahabubnagar - District 509371, As such in Aadhar Card my name is record as DAYAPALLY RAVIKUMAR REDDY, but in HDFC Life Policy No. 00290615 my named is recorded as SHARE RAVIKUMAR REDDY the said and DAYAPALLY RAVI KUMAR REDDY and SHARE RAVIKUMAR REDDY is the one and the same person.

**WANTED**

★ రామకృష్ణ గ్రూప్ (TS No. 1) Hyd. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులకు/పేషెంట్ల సేవకు, వంట/ఇంటి పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు కావలెను. భోజన+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. తెలంగాణ అంతటా వర్కర్లను మీ ఇంటికి పంపగలము. Ph: 9618802390, 9912611122.
NT-314452

**PLOT FOR SALE**

★ EMI Plots in Jadcherla, MUDA Approved Layout గజం: రూ. 8,000/-లకే, 100 పడకల ప్రభుత్వ హాస్పిటల్‌కి అతి చేరువలో, నెలసరి వాయిదా పద్ధతిలో, రూ. 10,000/-కే ప్లాట్లు పొందవచ్చు. స్పాట్ రిజి॥. 7780483434.
NT-314453

**ప్రకటన**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించి కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

**WANTED**

★ రామకృష్ణ గ్రూప్ (AP, న్యూఢిల్లీ No.1) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషెంట్ల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు 12/24 గంటల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. వృద్ధుల/పేషెంట్ల సేవకు వర్కర్లను 24x7 మీ ఇంటికి పంపగలము. 9281452762, 9515108830.
NT-314461

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794